# మోజు

బలివాడ కాంతారావు



పోలరావు పొట్టిమనిషి అంటే అతని పెళ్లాం అతనికంటె పొడగరి పొడుగేకాదు అతని కంటె కండ మృదువై మూడు రెట్లుంటాయ్.

ఈ పొట్టిమనిషి పుట్టెడు ఆలోచనలు పెళ్ళయిన దగ్గరనించీ పెళ్ళాం మీదే లగ్నమై వున్నాయి. ఉద్యోగంలో మంటలే అగుపిస్తుంటే హృదయంలో కూడా మంటలే రాజుకుంటున్నాయి.

ఇంకా ప్రొద్దు పడమట పకపక నవ్వుతున్నట్లే వుంది. పెద్ద మార్షలింగ్ యార్డులో గూడ్సుబండి ఆగింది. దక్షిణవేపు బయలు ప్రదేశంలో భూమిని ముద్దెట్టుకోబోతున్నట్లు పూరి పాకలు. రైలుకమ్ముల ప్రక్కనే నెత్తిమీద ఎత్తుగా కబంధుడి కన్నులా యింకా వెలగని దీపం, పెళ్ళందగ్గర గజగజవణికే గొంతుకేదో యిక్కడ వీరావేశంతో మైకుఎవర అరుస్తూ లౌడ్‌స్పీకర్లు బద్దలయ్యేటట్లు రైళ్ళ కదలికను కంట్రోల్ చేస్తోంది. ఇంజనులో పోలరావు ప్రక్కనేవున్న డ్రైవరు తమ్మయ్య మెల్లగా జారి పాకలవేపు పోయాడు.

మైకులో కసితీరా తిట్టుస్నట్లు అరుపులు. రైళ్ళకూత, ఒంటరిగా వున్న ఫైర్‌మన్ పోలరావుకు యివేవీ వినిపించలేదు. కళ్ళఎదుట తను వుంటున్న యిల్లు. అది నాలుగిళ్ళదావిడి. ఒక యింట్లో తనభార్య ఒక్కతే వయసులో వాలు చూపులతో వుయ్యాలలూగుతున్న వంపులేని సుందరి. వెన్నెల వెలుగులావుంది. లేచిన కెరటంలా కోరికల. నురగలను మోసుకుంటూ వులికిపోతోంది. ఆమెచూపుల్లోనే ప్రేమ పిలువుంది. మౌనంలోనే కోరికల ఏర్లు పొంగిపోతుంటాయి.

పోలరావు నెమ్మదైనవాడు. పట్నంలో పుటి పెరిగాడు. సభ్యతలు తెలుసు. మంచిని గౌరవిస్తాడు. చెడుగంటే గొప్ప భయం. నీతిని బోధించే పురాణాలను ఆరాధిస్తాడు. ఒకరి వ్యవహారాల్లో జోక్యం చేసుకోవటం సుతరాం యిష్టం లేదు. తన మానాన తను బ్రతకాలని తాపత్రయ పడే మనిషి. తెలుపంటే యిష్టం. తన తెల్లని పెళ్లాం అంటే మరీ యిష్టం.

అలాంటి వానికి యెలాంటి పెళ్లాం వచ్చిందో చూడండి. బుల్లెమ్మ పల్లెటూరిది. పల్లెటూర్లో వున్నప్పుడు గాడీ నైలాన్ చీరలు కట్టేది.

పట్నానికి సినిమాలకి యెగబడేది. వాటిలో నాయికను నలిపివేసే నాయకుడంటే పడిఛస్తుంది. సంపంగి పూవులంటే బాగా యిష్టం. ఘాటు సెంటు. తలకి ఘాటువాసన నూనె వుండితీరాలి. పెదాలకి రంగు రాయాలని వున్నా యింకా తెగించలేదు. పట్నం వచ్చాక వీటిపై మోజు వెర్రిగా పరిణమించింది. ఆమెకు యెర్ర చీరల మీద మోజు. నల్లని జాకెట్లంటే యిష్టం. పొడుగైన ఝూంకాలు. దళసరి గాజులు. మెడలో పదితులాల బంగారు గొలుసుంది.

ఇక ఆమె బుగ్గలు పెద్దవి. చేతి వ్రేళ్ల పొడవైనా లావుగా వుంటాయి. మెడ పొట్టి అయినా మెడక్రిందుగా శరీరం తళతళ మెరుస్తుంటుంది. కాస్త బరువైన మనిషైనా సునాయాసంగా కదులుతుంది కదిలేటప్పుడు. కళ్లు, చుట్టూ తన వేపు యెవరైనా చూసి మెచ్చుకుంటున్నారో లేదో అని వెతుకుతూ కదులుతాయి. ఆమె చాలా అందమైందని. మగవాళ్లు ఆడదాని దగ్గర కాంక్షించినవన్నీ ఆమె దగ్గర కొల్లలుగా వున్నాయని ఆమెకు చాలా గర్వం.

ఇలాంటి బుల్లెమ్మను ఒంటరిగా వారానికి అర్ధమం వాలుగుర్రాతురైనా తను ఎలా విడిచి పెట్టగలుగుతున్నాడు! అందులో ఆ లోగిలో తనకంటే పొడగరి- ఉంగరాలజుత్తును మరిమరీ నొక్కులుచేసి నల్లనాగుల్లా వదిలే అందగాడు. ఆడది కాంక్షించినవన్నీ శ్రద్ధపరచుకున్నవాడు. కళ్ళను కళ్యాలు చేసుకునగలిగేవాడు. పెదాలపై వెలిగించే నవ్వునే అమృతంగా విరజిల్లగలిగే వాడు. మగువల హృదయాలను మౌనంగా గిలి

# మంటలు

గింతలు పెట్టగలిగే నేర్పరి-మరెవరోకాదు- ఆ సుందర్రావు. పేరుకుతగ్గ సుందరుడు పెళ్ళి ధిలా వయసును యెల్లవేళల పరాయిస్త్రీలకోసం పెళ్ళిచేసుకోకండా రక్షించుకునే చతురుడు.—

ఆ నాలుగిళ్ల చావిడీలో తన పొరుగునే వుంటున్నాడు. ఎగిసి ఎగసిపోతున్నాడు. వెర్రెత్తి యెప్పుడో ఒకరాత్రి తనగదిలో దూరిపోతాడు. తప్పదు తను లేవిగది. ఉన్నా ఆయాసంతో నిద్రపోతున్న తను-తనంటే అసహ్యంతోమన్న పెళ్ళం.బాహువులు బాహాటంగా విప్పి అతనిని బంధించుకోలేదా?

అతను యిచ్చిన రామాయణ భాగవతాలు, పతివ్రతల కథలు, అన్నీ బుల్లెమ్మ చదవకండా సెక్సుపుస్తకాలు, సంచికలు తెప్పించుకొని చదువుతోంది. తనకిష్టమైన తెల్లచీరలు కట్టకండా ఒళ్ళుకనిపించే నైలానుచీరలు కట్తుంది. తన కిష్టంలేని ఘాటుసెంటు రాసుకుని వున్న కొద్ది రాత్రులూ వూపిరిసలపకండా బయటపడుకునేట్లుచేస్తోంది, తనకిష్టమైనవి ఆమెకిష్టంలేదు. తనుచెప్పింది ఆమెకు నచ్చదు. ఎల్లప్పుడూ యింట్లోకూర్చుంటే మగవాడికెలా జరుగుతుంది? సంసారం యెలాసాగుతుంది? తనకే డబ్బుంటే. భార్యను ఒంటిమేడలోపెట్టి. గేటు దగ్గర తుపాకితో ఘూర్ఖావాడిని కాపలాపెట్టి. పోనీవేగంగా క్వార్టర్సువచ్చినా బాగుండేది. ఎలకని మట్టిలో కప్పినా బైటకువస్తుంది. పెళ్లాన్ని తనెక్కడ దాచినా లాభమేమిటి? ఎవరిపీతివాళ్ళ దగ్గరుండాలి. నీతితప్పటం తనకళ్ళుపడాలి? ఆమే తనూ ఒక్కసారే బలవంతాన చావటంతప్పదు. ఏడీతమ్మయ్య? తాగడానికి ఆపాకల్లోనికి వెళ్లాడు. జగాన్ని చూస్తున్న సూర్యుడు మేఘాల్లోనికి దిగజారినట్లు. ఒకనాడు యెంతమంచి వాడువీడు. యిప్పుడెలా దిగజారిపోయాడు. ఆ పాకల్లోతాగి -అక్కడే ఆడది కనుసైగల్లో కదలి అమృతం తాగినట్టు తేన్చుకుంటూ వస్తాడు.

మబ్బుల ఆవల దాగున్న చీకటి ముంచుకుని ప్రవాహంలా రాకముందే, స్తంభంమీదనున్న వీధిదీపం వెలిగింది. ఆ కిరణాలను బాణాల్లా వదిలి చీకటి సైన్యాన్ని ఆ చుట్టుపట్లకు రాకండా ఆపింది. చింతతో ప్రాణాలు తీయబోవాలని గుండెను బద్దలు చేసుకుంటున్న పోలరావు ఉత్తరంవేపు చూశాడు.

ఇద్దరాడవాళ్ళు ఒక్కొక్కరూకాస్తదూరంలో వున్నారు. ఒకత్తె కాస్త వయసు మళ్లినది. రెండోది మాంచి వయసులోవున్నా వయసుపై నల్లని ముసుగు కప్పినట్లుంది. వాళ్ళ కడుపులు అంటుకుని ఉన్నాయి. వెముకలు వంగినప్పుడు స్పష్టంగా కన్పిస్తున్నాయి. చిరిగిన వస్త్రాలు విరిగిన వంపులను ఘోరంగా చూపిస్తున్నాయి. బొగ్గునలుపంతా వాళ్ళ శరీరమంతా పులిమినట్లుంది. పాదాలు అట్టల్లావున్నాయి. పెదిమలు యెండి బిరుసుగా వున్నాయి. ఉమ్మిఊరుతోంది. ఆ వుమ్మి నోటిలో ఒకతినే పదార్థంపడివుంటే రుచిగా వుండేది. అలాంటిది లేకపోవటంతో పట్టాలపై కదులుతూ బొగ్గులేరుతూ వూసుకుంటున్నారు. ఉశ్వాసలు కొదగ్గప్రాణులు. యేదో మూగబాధకులోనై వంకరగాడిదలయ్యారు. వేగిపోయిన మనసులతో, కరిగిపోయిన కలలతో, చివికిపోయిన గుండెలతో, గుప్పెట్లో పెట్టుకున్న ప్రాణంతో, కాలిన బొగ్గువించి వెలగగలిగే బొగ్గుముక్కలను యేరుకుంటున్నారు. ఏరుకుంటూ ఒకచోట కలిసారు. ఒకకుప్పపై యిద్దరూపడ్డారు. ఒకరిచేతులు యింకొకరిచేతులు దగ్గరయ్యాయి. అలా ఒకే బొగ్గుముక్కమీద యిద్దరిచేతులూ ఒక్కసారిపడ్డాయి. ఇద్దరూ నాదంటే నాదని ఆబొగ్గుముక్కగురించి పోట్లాడుకుంటున్నారు. అది కొస్త పెద్దబొగ్గుముక్కే. కాలినదే. అలాంటివి ఒకబుట్టకైతే అమ్మితే వాళ్ళకోరూపాయి వస్తుందేమో? ఆబొగ్గుముక్క కోసం యిద్దరూ పోరాటానికి లంఘించుకున్నారు, మొదట గట్టిగా అరుచుకున్నారు. లాగుకున్నారు. తోసుకున్నారు? ఆబొగ్గుముక్క వయసులో వున్నదాని చేతిలో వుండిపోయింది.



## మనిషి - మనసు




రెండోదానికి బలవంతంగా తీసుకునే శక్తిలేక రంకునంతా యెత్తుతోంది. ఎవరెవరితో పోయిందో యెప్పుడెప్పుడుపోయిందో వివరంగా స్పీకరు కూడా పనికిరానంతగా గట్టిగా అరుస్తోంది. అవతలిది తక్కువ చదువుకోలేదు. ఆమె అవతలిది ఈ భాగోతం జరిపించుకోడానికి మొగుడు అడ్డువున్నాడని వాడికి విషం యిచ్చి చంపినట్లు ఆరోపణ చేసింది. ఇంక అవి సవాలు చెయ్యకపోతే రుజువైపోదూ? ఆ సవాలు యిలా అలా చెయ్యలేదు. ఆమె మహాకాళియై అవయసులోనున్న తానిమీదపడింది.

ఇక భీషణసంగ్రామం. ఆ యెముకల్లోనున్న సత్తువంతా పిండి పిండి యుద్ధం చేస్తున్నారు. ఎముకలు పిప్పిఅయి పోతున్నాయి చర్మాలు రక్కులతోవున్న కాసిన్ని రక్తం బొట్టుచిమ్మిస్తున్నాయ్.

ఈ పోరాటం సరిగ్గా రైలు లైను మీద యార్డులో జర్పు కదులుతున్నాయ్. ఇంజను గోలచేసినా ఈ ఆడాళ్లు కదల్లేదు. ఒక్కసారి గూడ్సుబండి చాటునుంచి ఒకలైటు యింజను వచ్చింది.

పోలరావు ఒకసారి కళ్ళు మూసుకున్నాడు అలా మూసుకుంటూనే అతనే చచ్చినట్లు అరిచాడు. కళ్ళు తెరిచేసరికి తన యింజను దగ్గర ఒకత్తె పడివుంది, ఆమేకు కాలుతెగి పడినట్టు తనకళు భ్రమపడ్డాయి. గబగబ యింజను దిగాడు ఆమె తలకు రాళ్ళు తగిలి రక్తం చిమ్ముతోంది. ఒళ్ళంతా చూశాడు. చర్మాల పంచులలో దాచిన ఎముకల్లావున్న పాదాలను పట్టుకున్నాడు. హమయ్యా- ఏలాగో బతికింది, ఇంజను కదిలిపోయింది, ఇంకోస్త్రీ అటుప్రక్క పడివుంది. పోలరావు ఈ మెను లేవనెత్తి అటువేపువేళ్లాడు. ఆమె ఆయాస పడుత్నా గబగబలేచి బుట్టనుంచి పడిన బొగ్గులను యెత్తుకుంటోంది, కాలిన బొగ్గు ముక్క కోసం ప్రాణాలు మీదికి తెచ్చుకున్న వీళ్ళయిద్దరివెపు చూస్తుంటే పోలరావుకు వీళ్ళయిద్దరిపై యెక్కడలేని కోపం వచ్చింది, పాతరోతనంతా కెలుకుతూ కొట్లాడుకున్నవాళ్ల పశువులకంటె కనాకష్టంగా కనిపించారు.

గబగబ మళ్ళీ యింజనెక్కాడు. వీళ్ళయుద్ధం మళ్ళీ చూడదలుచుకోలేదు. పొమ్మని కేకలు వేశాడు.

స్థంభంమీద దీపం వెలుగుతున్నట్లు క్రింద పిలి ముఖమల్‌లా వెలుగుతున్న కాంతి చెప్తోంది. ఆ కాంతిలో బొగ్గులు బొగ్గుల్లానే వున్నాయి. పట్టాలు పట్టాలులానే వున్నాయి. ఇంజను నల్లగా యింజనులానేవుంది. కాంతులు మారినా కళలు మారలేదు.

రెండోప్రక్కనుంచి తమ్మయ్య యింజనెక్కాడు. "ఇంకా యెంతసేపో ఈ కొలువు" అంటూ వాణ్ని చూసి పోలరావు విసుక్కుంటూ అన్నాడు. తమ్మయ్య యింజనులో ఒకసారి ప్రదక్షణచేసి చూశాడు.

"అవునుమరి. పనిచెయ్యకండావుంటే విసుగ్గావుండదా ? ఎయ్యి- యేగం-యెయ్యి- ఫైర్‌మన్‌వి బొగ్గెయ్యి-స్టీమెక్కుతాది- ఈ బరువుతో గూడ్సుబండి కదుల్తాది.

పోలరావు పారపట్టుకున్నాడు. మంటలు. ఆ మంటల్లోనికి బొగ్గువిసిరాడు. ఆ మంటల్లో యింకేవో మంటలు కనిపిస్తున్నాయి, కామపు మంటలు-ఆకలి మంటలు-ఎందరెందరో.ఎన్నో లక్షలు-కోట్లు - మంటల్లో మండుక పోతున్న మానవాళంతా కనిపించినట్లనిపించింది.

తమ్మయ్య ఒక్కసారి మంటలవేపుచూసి.

"మంటలు ..యింకా మండనీ...వెయ్యి.. యింకా బొగ్గువెయ్యి.. పిచ్చోడా ? మనిషిబతుకే మంటలు...ఆ మంటలు ఆరితే...బుగ్గేమిగులు వెయ్యి...యింకా బొగ్గెయ్యి"

పోలరావు బొగువేస్తుంటే బుల్లెమ్మే ఆ మంటల్లో కనిపించింది' ఒకసారి ఆగి ఆ మంటలకు తగ్గట్లు తను బొగ్గు వెయ్యాలని భీష్మించుకున్నాడు. ●

ఏజెంట్లు కావలెను

"ఎస్కార్ట్"3 బ్యాండ్ల అఖిల ప్రపంచ పోర్టబుల్ ట్రాన్సిష్టర్‌కు ఆర్డర్లు బుక్ చేయుటకు



30% కమీషను మీదఏజెంట్లు కావలెను. ఉచిత షరతులకు, శాంపిల్ ట్రాన్సిష్టర్‌కు వ్రాయండి.

JAP Co., ( AJ. W V-27)
P. O Box 1382, Delhi-6